1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 128 — శుక్రవారం 15 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## వర్క్‌ఫ్రమ్ హోంపై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

దేశాన్ని కాపాడేందుకు పొదుపు చర్యలను పాటిద్దామని సీఎం చంద్రబాబు (జష్ట్రుఅనతీుఝఎబ) పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ పొదుపు పిలుపు చర్యలపై మంత్రివర్గం ప్రత్యేకంగా చర్చించింది. 'నా దేశం- నా బాధ్యత' పేరుతో పొదుపుపై ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు కాన్వాయ్‌లు తగ్గించుకుంటే సరిపోదని.. ఇతర మార్గాలూ చూడాలన్నారు. జిల్లా పర్యటనల్లో ఖర్చులతో పాటు విదేశ పర్యటనలూ తగ్గించుకోవాలని సూచించారు. వర్చువల్ విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహిద్దా మన్నారు. ప్రభుత్వ శాఖలన్నీ పొదుపు చర్యలపై దృష్టిసారిం చాలని.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 24-26 మధ్య నడపాలని సీఎం ఆదేశించారు. వర్క్‌ఫ్రమ్ హోం(ఔశీతీఎ టతీశీఎ ఎశీఎవ)పై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలన్నారు. సౌరశక్తిని పెద్ద ఎత్తున అందిపుచ్చుకోవాలని చెప్పారు. ▶ 2లో

## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ



2లో

ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయిన ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి

విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరించనున్నట్లు వెల్లడి

## మోదీ పిలుపు.. ఢిల్లీలో వారానికి 2 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో ఇంధన పొదుపు పాటించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి రెండు రోజుల వర్క్‌ఫ్రమ్ హోమ్ ప్రకటించింది. దీంతో పాటు ప్రభుత్వ విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించేలా 'నో వెహికల్ డే', ఆన్‌లైన్ సమావేశాల వంటి చర్యలు చేపట్టింది. ▶ 2లో

# వారంలో ఒక రోజు 'నో వెహికిల్ డే'...

## ఏపీ క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయం



"నా దేశం - నా బాధ్యత" పేరుతో ఏపీలో పొదుపు చర్యలు ప్రారంభించిన ప్రభుత్వం

వారానికి ఒక రోజు 'నో వెహికల్ డే', సైకిళ్ల వాడకాన్ని ప్రోత్సహించాలని సూచన

బంగారం కొనుగోళ్లు తగ్గించి, స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని ప్రజలకు విజ్ఞప్తి

ఇది భయపెట్టడానికి కాదు, సంక్షోభాన్ని ఎదుర్కొనే ముందుజాగ్రత్త చర్య అని స్పష్టీకరణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, ఆర్థిక సంక్షోభాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. "నా దేశం - నా బాధ్యత" అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ పొదుపు చర్యలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాబోయే క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల ఇంధన దిగుమతులు, విదేశీ మారక ద్రవ్యంపై తీవ్ర ఒత్తిడి పడుతోందని, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులకు ఆటంకాలు ఏర్పడే ప్రమాదం ఉందని మంత్రి వివరించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, పొదుపు చర్యలు పాటించడం ద్వారా దేశానికి మేలు చేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చినట్లు తెలిపారు.

### ప్రజాప్రతినిధుల నుంచే మార్పు మొదలవ్వాలి..

ఈ పొదుపు చర్యలు తొలుత ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచే ప్రారంభం కావాలని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పార్థసారథి తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ కాన్వాయ్‌లలో వాహనాల సంఖ్యను గణనీయంగా తగ్గించుకోవాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలను పూర్తిగా రద్దు చేసుకోవాలన్నారు. వీలైతే ప్రజా రవాణా వ్యవస్థను ▶ మిగతా 2లో

## వాహనశ్రేణి కుదించుకోవాలని మంత్రి లోకేశ్ నిర్ణయం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

జడ్ కేటగిరి భద్రతలో ఉన్న మంత్రి నారా లోకేశ్ తన వాహనశ్రేణిని కుదించుకోవాలని నిర్ణయించారు. కాన్వాయ్‌ని సగానికి కుదించాలని భద్రతా సిబ్బందికి ఆదేశాలిచ్చారు. దీంతో లోకేశ్ కాన్వాయ్ రెండు వాహనాలకే పరిమితం కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతలో ఉన్న లోకేశ్‌కు నిబంధనల ప్రకారం తగినన్ని వాహనాలు ఉండాలి. అయినా, తన కాన్వాయ్‌ని తగ్గించాలని ఆదేశించారు.

### ఒక్కో వాహనంలోనే వచ్చిన మంత్రులు

సీఎం క్యాంపు కార్యాలయంలో లోకేశ్‌తో అల్పాహార విందుకు పలువురు మంత్రులు హాజరయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు ఎస్కార్ట్ వాహనం కూడా లేకుండానే అక్కడి వచ్చారు. మంత్రులు అనిత, సంధ్యారాణి, సవిత, కొల్లు రవీంద్ర, పార్థసారధి, మండిపల్లి, డీఎస్‌బీవీ స్వామి, పయ్యావుల కేశవ్ తదితరులు ఎస్కార్ట్ కాకుండా ఒక్కో వాహనంలోనే చేరుకున్నారు.

## అక్రమాలకు పాల్పడే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లను సస్పెండ్ చేయండి

సిలిండర్ల పంపిణీలో కొన్నిచోట్ల భారీ బ్యాక్‌లాగ్‌లు

నిరీక్షణ తగ్గించి.. ఐదు రోజుల్లో డెలివరీ చేయాలి

పౌరసరఫరాల అధికారులతో మంత్రి నాదెండ్ల మనోహర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీలో నిరీక్షణ జాబితాలు (బ్యాక్‌లాగ్) తగ్గేలా ప్రణాళికతో సాగాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. గుంటూరు జిల్లా తెనాలి నుంచి ఇతర జిల్లాల్లోని పౌరసరఫరాల శాఖ అధికారులతో ఆయన టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. 'గ్రామీణ ప్రాంతాల్లోని కొందరు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల పరిధిలో ఒక్కోచోట 5 వేలకు పైగా సిలిండర్ల డెలివరీ పెండింగ్‌లో ఉంది. పంపిణీలో జాప్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. గుంటూరు, ఏలూరు, పశ్చిమగోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం తదితర ▶ 2లో



## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం: ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

ఎన్డీఆర్ఎఫ్‌కు దక్కిన ప్రతిష్ఠాత్మక 'ప్రెసిడెంట్స్ కలర్' పురస్కారం

ఘజియాబాద్‌లో జరిగిన వేడుకలో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2లో

## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

తాడేపల్లిలో వైఎస్ జగన్‌తో భేటీ అయిన కొడాలి నాని

పార్టీ మారతారన్న ప్రచారానికి ఫొటోతో సమాధానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తన రాజకీయ భవిష్యత్తుపై కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి ఒక్క ఫొటోతో తెరదించారు. ఆయన బీజేపీలో చేరబోతున్నారంటూ వచ్చిన వార్తలకు చెక్ పెడుతూ, బుధవారం తాడేపల్లిలోని నివాసంలో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సమావేశం తర్వాత ఆయన స్వయంగా సోషల్ మీడియాలో ఫొటోను పంచుకోవడంతో పార్టీ మార్పు చర్చకు ముగింపు పడినట్లయింది. 2024 ఎన్నికల ఫలితాల తర్వాత కొడాలి నాని రాజకీయంగా పెద్దగా క్రియాశీలకంగా కనిపించలేదు. మధ్యలో అనారోగ్య సమస్యలతో ముంబైలో చికిత్స తీసుకుని కోలుకున్నారు. ఆ తర్వాత కూడా ఆయన గుడివాడ నియోజకవర్గానికి, ఏపీ రాజకీయాలకు కొంత దూరంగానే ఉన్నారు. ఈ క్రమంలో మార్చి నెలలో మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే మోహన్ మాతే కుటుంబంతో కలిసి శ్రీకాళహస్తి, తిరుమల, విజయవాడ కనకదుర్గ ఆలయాలను సందర్శించారు. బీజేపీ ఎమ్మెల్యేతో కలిసి ఆయన ఆలయాలను దర్శించుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో కొడాలి నాని వైసీపీని వీడి, కాషాయ కండువా కప్పుకోవడం ఖాయమంటూ మీడియా, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ▶ 2లో

## రాయలసీమ ఇకపై 'రక్షణ సీమ'... ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం

రాయలసీమను డి హబ్‌గా మార్చే దిశగా ప్రభుత్వ భారీ అడుగులు

పుట్టపర్తిలో రూ.15,803 కోట్లతో ఏఎంసీఏ ప్రాజెక్టుకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)



ఒకప్పుడు రత్నాలకు, ఆ తర్వాత ఉద్యాన పంటలకు నెలవైన రాయలసీమ, ఇప్పుడు దేశ రక్షణ రంగంలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతోంది. స్టెల్త్ యుద్ధ విమానాల తయారీకి కేంద్రంగా నిలవనుంది. 'రతనాల సీమ'గా చరిత్రలో, 'ఉద్యాన సీమ'గా వర్తమానంలో నిలిచిన ఈ ప్రాంతం, భవిష్యత్తులో 'రక్షణ సీమ'గా సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. రాష్ట్ర ప్రభుత్వం ▶ మిగతా 2లో

## ట్రంప్‌తో చైనాకు దిగ్గజ సీఈవోలు.. ఇది పర్యటన కాదు.. పక్కా బిజినెస్ డీల్!



2లో

చైనా పర్యటనలో ట్రంప్ వెంట మస్క్, టిమ్ కుక్ వంటి దిగ్గజ సీఈవోలు

వ్యాపార, నియంత్రణ సమస్యల పరిష్కారమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం

ఏఐ చిప్‌ల అమ్మకాలకు అనుమతుల కోసం ఎన్విడియా, టెస్లా ఆశలు

## వారంలో ఒక రోజు

# ‘నో వెహికిల్ డే’...

ఉపయోగించుకోవాలని, సమీప ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కార్లకు బదులుగా నడక లేదా సైకిల్‌ను ఆశ్రయించాలని సీఎం కోరారు.వారానికి ఒక రోజు (శుక్రవారం) ‘నో వెహికల్ డే’ పాటించాలని, ఆ రోజు వాహనాలు వినియోగించకుండా వర్చువల్ విధానంలో సమావేశాలు నిర్వహించుకోవాలని సూచించారు. అధికారులు కూడా వాహనాలను షేర్ చేసుకోవడం ద్వారా ఇంధనాన్ని ఆదా చేయాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఇంధన వినియోగంపై వారానికోసారి సమీక్షించాలని, కొత్తగా కొనుగోలు చేసే వాహనాలు ఎలక్ట్రిక్ (ఈవీ) వాహనాలే అయి ఉండాలని క్యాబినెట్ నిర్ణయించింది.

**ప్రజలకు, రైతులకు కీలక విజ్ఞప్తులు**

ప్రజలు కూడా ఈ సంక్షోభ సమయంలో బాధ్యతగా వ్యవహరించాలని మంత్రి కోరారు. విహారయాత్రల కోసం విదేశాలకు వెళ్లే బదులు స్వదేశీ పర్యాటకాన్ని ప్రోత్సహించాలని సూచించారు. బంగారం కొనుగోళ్లపై మోజు తగ్గించుకోవాలని, దీనివల్ల ఏటా వేల కోట్ల డాలర్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుందని అన్నారు. “స్టెప్ ఫర్ ది నేషన్” పేరుతో నడక, సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడతామన్నారు.ప్రస్తుత పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఇంధన, వ్యవసాయ రంగాల్లో కీలక మార్పులకు శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ‘పీఎం సూర్యఘర్’, ‘కుసుమ్’ వంటి సౌర విద్యుత్ పథకాలను మరింత వేగవంతం చేయాలని ఇంధన శాఖను ఆదేశించినట్లు చెప్పారు. ప్రస్తుతం లక్షల మందికి మాత్రమే చేరిన ఈ పథకాలను విస్తృతం చేసేందుకు అవసరమైన పరికరాల తయారీదారులతో, సప్లై చైన్‌తో చర్చలు జరపాలని సూచించారన్నారు. అలాగే, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) వంటి ప్రత్యామ్నాయ ఇంధన ప్లాంట్ల ఏర్పాటుకు భవిష్యత్ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారన్నారు.

వ్యవసాయ రంగంలో రసాయనిక ఎరువుల వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, ముఖ్యంగా యూరియా వినియోగంలో రైతుల మధ్య చాలా వ్యత్యాసం ఉందని పార్థసారథి ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు రైతులు ఎకరానికి రెండు బస్తాలు వాడుతుంటే, మరికొందరు మూడు, నాలుగు బస్తాలు వాడుతున్నారని, ఇది శాస్త్రీయంగా సరైంది కాదన్నారు. అధిక దిగుబడి కోసం కెమికల్స్ వాడకం వల్ల భూసారం దెబ్బతింటోందని, దీన్ని తగ్గించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు సీఎం సూచించారని తెలిపారు. దీనికి ప్రత్యామ్నాయంగా వచ్చిన ‘నానో యూరియా’ వాడకాన్ని ప్రోత్సహించాలని కోరారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియాను పొలం అంతటా సమానంగా చల్లడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని, రైతులు ఈ దిశగా ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

**ముందు జాగ్రత్తే కానీ, భయం వద్దు**

ఈ చర్యలన్నీ ప్రజలను భయపెట్టడానికి కాదని, కేవలం సంభావ్య సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి సమాజాన్ని సన్నద్ధం చేయడానికేనని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. “రాబోయే ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి తప్ప, ఆదాయం తగ్గిపోతుందని ఆలోచించకూడదు. దేశ ప్రయోజనాలే ముఖ్యం” అని ఆయన పేర్కొన్నారు. ఇంధన పొదుపు వల్ల రాష్ట్రానికి వచ్చే పన్ను ఆదాయం తగ్గవచ్చనే ప్రశ్నకు ఆయన ఈ విధంగా సమాధానమిచ్చారు. ప్రభుత్వం ఇతర మార్గాల్లో ఆదాయాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తోందని, త్వరలోనే రాష్ట్రానికి రూ. 1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ పొదుపు చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐఅండ్‌పీఆర్ శాఖ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.

## వర్క్‌ఫ్రమ్ హోంపై స్టడీ చేసి కార్యాచరణ రూపొందించాలి

దేశం మనకెంతో ఇచ్చిందని.. దానికి కృతజ్ఞతలు చెప్పే సమయం వచ్చిందన్నారు. ప్రజలు బంగారం కొనుగోళ్లు తగ్గించాలని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పొదుపు చర్యలను దశలవారీగా చేపడదామని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సూచించగా.. సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రతి నిర్ణయానికీ ప్రజలను సన్నద్ధం చేసిన తర్వాత ప్రకటన చేద్దామన్నారు.

**అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలి**

అగ్రిగోల్డ్ బాధితులకు 6 నెలల్లో న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధితులకు న్యాయం చేసేందుకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఏపీలోనే 11.5 లక్షలకు పైగా బాధితులు ఉన్నారని పేర్కొన్నారు. మరో 8 రాష్ట్రాల్లో సుమారు 20 లక్షల మంది బాధితులు ఉన్నారని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వంలో సీఐడీ అధికారులు కూడా అగ్రిగోల్డ్ సొమ్ము తిన్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాయలసీమ ఇకపై ‘రక్షణ సీమ’... ఏఎంసీఏ ప్రాజెక్టుతో ఏపీలో నవ శకం

తీసుకున్న చొరవతో రక్షణ, డ్రోన్ రంగాల్లో వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు రాయలసీమ వేదిక కానుంది. ఇందులో భాగంగా, శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఏఎంసీఏ ప్రాజెక్టుకు అంకురార్పణ జరగనుంది

**పుట్టపర్తిలో ఏఎంసీఏ ప్రాజెక్టుకు భూమిపూజ**

దేశ రక్షణ వ్యవస్థలో గేమ్ ఛేంజర్‌గా భావిస్తున్న అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ (ఏఎంసీఏ) ప్రాజెక్టుకు పుట్టపర్తిలో పునాది రాయి పడనుంది. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఏడీఏ), డీఆర్‌డీఓ సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. సుమారు రూ.15,803 కోట్ల భారీ బడ్జెట్‌తో, 650 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఈ ప్రాజెక్టులో భాగంగా, భారతదేశపు మొట్టమొదటి 5వ తరం స్టెల్త్ మల్టీ-రోల్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్‌లను అభివృద్ధి చేస్తారు. స్టెల్త్ టెక్నాలజీ, ట్విన్ ఇంజిన్, సూపర్ క్రూయిజ్ వంటి అత్యాధునిక సామర్థ్యాలు ఈ యుద్ధ విమానాల ప్రత్యేకత. కేవలం తయారీనే కాకుండా, వాటి టెస్టింగ్ కూడా పుట్టపర్తిలోనే చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా 7,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. దీనికి అనుబంధంగా వచ్చే ఇతర పరిశ్రమల

## మొదటిపేజీ తరువాయి

ద్వారా మరో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉందని, దీనికోసం ప్రభుత్వం మరో 400 ఎకరాలు కేటాయించింది.

## ఏపీలో విస్తరణకు ఉబెర్ రెడీ... చంద్రబాబు, లోకేష్‌తో సంస్థ సీఈవో భేటీ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)**

ప్రముఖ రైడ్-హెయిలింగ్ సంస్థ ఉబెర్, ఆంధ్రప్రదేశ్‌లో తమ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు ఉబెర్ గ్లోబల్ సీఈఓ దారా ఖోస్రోషాహి నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం, ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు, విస్తరణ అవకాశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.సమావేశం అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. విశాఖపట్నంలోని తమ ‘సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్’ను విస్తరించాలని ఉబెర్ యోచిస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలకు అవసరమైన నైపుణ్యాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను ఒక బలమైన టాలెంట్ హబ్‌గా ఉబెర్ పరిగణించడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.అంతేకాకుండా, అమరావతిలో అభివృద్ధి చెందుతున్న క్వాంటం టెక్నాలజీస్ ఎకోసిస్టమ్‌పై ఉబెర్ ఆసక్తి కనబరిచినట్లు సీఎం వెల్లడించారు. ఈ సాంకేతికతను ఉపయోగించుకుని అధునాతన లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ అల్గారిథమ్‌లను అభివృద్ధి చేయాలని కంపెనీ భావిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ కూడా స్పందించారు. ఉబెర్ గ్లోబల్ లీడర్‌షిప్ బృందంతో జరిగిన విందు సమావేశంలో టెక్నాలజీ, మొబిలిటీ, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధి, పట్టణ రవాణా భవిష్యత్తు వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తును తీర్చిదిద్దే గ్లోబల్ లీడర్లతో ఆలోచనలు పంచుకోవడం ఎంతో విలువైనదని లోకేష్ పేర్కొన్నారు. ఈ భేటీతో ఏపీలో టెక్నాలజీ ఆధారిత అభివృద్ధికి మరింత ఊతం లభించనుందని నిపుణులు భావిస్తున్నారు.

## మోదీ పిలుపు.. దిల్లీలో వారానికి 2 రోజులు వర్క్‌ఫ్రమ్ హోమ్

ఈ మేరకు దిల్లీ సీఎం రేఖా గుప్తా గురువారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. మోదీ పొదుపు మంత్రం వేళ.. ఇప్పటికే సీఎం రేఖా గుప్తా తన కాన్వాయ్‌లో వాహనాల సంఖ్యను నాలుగుకు తగ్గించుకున్నారు. అందులో రెండు విద్యుత్ వాహనాలే.

**ఇంధన ఆదాకు దిల్లీ చర్యలు ఇలా..**

ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులు వారానికి రెండు రోజులు ఇంటి నుంచి పనిచేయాలి. 50శాతం అధికారిక సమావేశాలు ఆన్‌లైన్‌లో నిర్వహించాలి. అధికారిక వాహనాల వినియోగాన్ని తగ్గించేలా.. మంత్రిత్వ శాఖ అధికారులు ప్రతి సోమవారం మెట్రోలో ప్రయాణించి ఆఫీసులకు రావాలి. ఇందుకోసం ఉద్యోగుల ప్రయాణ భత్యం 10శాతం పెంపు. అధికారుల వాహనాలకు ఇచ్చే పెట్రోల్, డీజిల్ నెలవారీ కోటాలో 20శాతం తగ్గింపు. ఆరు నెలల వరకు దిల్లీ ప్రభుత్వం ఎలాంటి కొత్త వాహనాల కొనుగోలు చేపట్టొద్దు. ఏడాది వరకు మంత్రులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ ఎలాంటి విదేశీ పర్యటనలకు వెళ్లొద్దు. మూడు నెలల పాటు ఆర్భాటమైన ప్రభుత్వ కార్యక్రమాలు చేయకూడదు. ప్రజా రవాణాను ప్రోత్సహించేలా.. ప్రభుత్వ సిబ్బంది నివాసముండే 29 కాలనీలకు 58 ప్రత్యేక బస్సుల నిర్వహణ. రద్దీని తగ్గించి ఇంధనం ఆదా చేసేలా ప్రభుత్వ కార్యాలయాల పనివేళల్లో మార్పులు చేయాలని దిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది.

## ఒకే ఒక్క ఫొటోతో రూమర్లకు ఫుల్‌స్టాప్ పెట్టిన కొడాలి నాని

ప్రచారం జరిగింది.ఈ ఊహాగానాలకు సమాధానం ఇచ్చేలా కొడాలి నాని తాజా అడుగు వేశారు. జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిశానని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, పార్టీ బలోపేతంపై చర్చించామని తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ భేటీతో తాను వైసీపీని వీడేది లేదని, తన ప్రయాణం జగన్ వెంటేనని ఆయన పరోక్షంగా స్పష్టమైన సంకేతాలు పంపారు. దీంతో ఆయన పార్టీ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి పూర్తిగా అడ్డుకట్ట పడింది.

## ట్రంప్‌తో చైనాకు దిగ్గజ సీఈవోలు.. ఇది పర్యటన కాదు.. పక్కా బిజినెస్ డీల్!

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 14)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా పర్యటన ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈసారి ఆయన పర్యటన కేవలం రాజకీయ, దౌత్యపరమైన అంశాలకే పరిమితం కాలేదు. ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల అధినేతలు ఆయనతో కలిసి చైనా బాట పట్టడం ఈ పర్యటన ప్రాధాన్యాన్ని అమాంతం పెంచేసింది. టెస్లా సీఈవో ఎలాన్ మస్క్, ఎన్విడియా అధినేత జెన్సెన్ హువాంగ్, యాపిల్ చీఫ్ టిమ్ కుక్, బ్లాక్‌రాక్ సీఈవో లారీ ఫింక్‌తో పాటు మెటా, వీసా, గోల్డ్‌మన్ శాక్స్, బోయింగ్, మాస్టర్‌కార్డ్ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులు ట్రంప్ వెంట ఉన్నారు. ఇంత భారీ వ్యాపార సామ్రాజ్యం ట్రంప్‌తో కలిసి చైనాకు ఎందుకు వెళ్లిందనే ప్రశ్నకు, ఉద్రిక్తంగా ఉన్న అమెరికా-చైనా సంబంధాల మధ్య దాగివున్న ఆర్థిక ప్రయోజనాలే సమాధానంగా కనిపిస్తోంది.

**వ్యాపార సమస్యల పరిష్కారమే లక్ష్యం**

2017లో ట్రంప్ జరిపిన చైనా పర్యటనకు, ఇప్పటి పర్యటనకు స్పష్టమైన తేడా ఉంది. గతంలో భారీ వాణిజ్య ఒప్పందాలు, ఆర్భాటాలపై దృష్టి సారించగా, ఈసారి పర్యటన మరింత లక్ష్య-ఆధారితంగా సాగుతోంది. ట్రంప్‌తో వెళ్లిన అనేక కంపెనీలు చైనాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వ్యాపార, నియంత్రణ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. రాయిటర్స్ వార్తా సంస్థ కథనం ప్రకారం ఈ పర్యటనలో పాల్గొనే కంపెనీలకు “సాధించగల స్పష్టమైన అభ్యర్థన” (ఖఅస్త్రఅఎశ్రీవ ఖంఎ) ఉండాలనేది ఒక నిబంధనగా పెట్టారు. అంటే, పర్యటన సమయంలో లేదా ఆ తర్వాతైనా ఒక కచ్చితమైన ఒప్పందం, రెగ్యులేటరీ ఆమోదం లేదా వ్యాపార పురోగతి సాధించాలనే లక్ష్యంతోనే ఈ సీఈవోలు వచ్చారు. ఇది కేవలం మొక్కుబడి పర్యటన కాదని, బీజింగ్ నుంచి ఏదో ఒకటి సాధించుకోవడానికే వచ్చారని స్పష్టమవుతోంది.

**ఎవరి అవసరాలు వారివి**

ఈ బృందంలో ఎన్విడియా సీఈవో జెన్సెన్ హువాంగ్ ఉండటం అత్యంత కీలకం. అమెరికా ఎగుమతి నియంత్రణల కారణంగా తమ అధునాతన ఎ200 ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిప్‌లను చైనా మార్కెట్లో విక్రయించడానికి ఎన్విడియా తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ మార్కెట్ అయిన చైనాలో అనుమతులు సంపాదించడం ఎన్విడియా దీర్ఘకాలిక ప్రగతికి అత్యంత ముఖ్యం. మరోవైపు టెస్లా సీఈవో ఎలాన్ మస్క్‌కు కూడా చైనాలో భారీ వ్యాపార ప్రయోజనాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఆటోమొబైల్ మార్కెట్ అయిన చైనాలో తమ ఫుల్ సెల్ఫ్-డ్రైవింగ్ (ఎఫ్ఎస్‌డీ) వ్యవస్థ వినియోగాన్ని విస్తరించేందుకు టెస్లా అనుమతుల కోసం ఎదురుచూస్తోంది. సోలార్ పరికరాల కోసం కూడా టెస్లా చైనా సరఫరాదారులపై ఆధారపడి ఉంది.ఇక, యాపిల్ సీఈవో టిమ్ కుక్‌కు చైనా ఒక కీలకమైన తయారీ కేంద్రం, అదే సమయంలో అతిపెద్ద వినియోగదారుల మార్కెట్. మెటా సంస్థ కూడా ఒక ఏఐ స్టార్టప్ కొనుగోలు విషయంలో చైనా అధికారుల నుంచి ఒత్తిడి ఎదుర్కొంటోంది. ఆర్థిక దిగ్గజాలైన వీసా, మాస్టర్‌కార్డ్ సంస్థలు చైనాలో కఠినంగా నియంత్రించబడిన చెల్లింపుల మార్కెట్లో తమ స్థానాన్ని మెరుగు పరుచుకోవాలని ఆశిస్తున్నాయి. గోల్డ్‌మన్ శాక్స్, సిటీ గ్రూప్ వంటి వాల్‌స్ట్రీట్ సంస్థలు కూడా చైనా ఆర్థిక మార్కెట్లలోకి మరింత లోతుగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నాయి.

**ట్రంప్‌కు కూడా అవసరమే**

ఈ పర్యటన కేవలం కార్పొరేట్ కంపెనీలకే కాదు, ట్రంప్‌కు కూడా రాజకీయంగా, ఆర్థికంగా ఎంతో అవసరం. అమెరికా ఆర్థిక వ్యవస్థ ద్రవ్యోల్బణం, మార్కెట్ అస్థిరత వంటి సమస్యలతో సతమతమవుతున్న సమయంలో విదేశాల్లో ఆర్థిక అవకాశాలను అందిపుచ్చుకోగలమని అమెరికన్ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం ట్రంప్‌కు ఉంది. ఈ నేపథ్యంలోనే వాణిజ్య ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ ఇరు దేశాల మధ్య వ్యాపార సంబంధాలను మెరుగుపరిచేందుకు ఈ పర్యటన ఒక అవకాశంగా మారింది. ఈ పర్యటన తక్షణమే భారీ వాణిజ్య ఒప్పందాలకు దారితీయకపోయినా, నిలిచిపోయిన రెగ్యులేటరీ అనుమతులను అన్‌లాక్ చేయడానికి, ఇరు దేశాల మధ్య వ్యాపార కమ్యూనికేషన్ మార్గాలను మెరుగుపరచడానికి సహాయపడగలదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అక్రమాలకు పాల్పడే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లను సస్పెండ్ చేయండి

జిల్లాల్లో ఎక్కువ నిరీక్షణ జాబితాలు ఉన్నాయి. సత్వరం ఈ పరిస్థితి మారాలి. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇష్టానుసారం వ్యవహరించే డీలర్లను సస్పెండ్ చేయడానికి వెనుకాడొద్దు. వారిపై కేసులు నమోదు చేయాలి. తగినన్ని ఎల్‌పీజీ నిల్వలున్నా.. బ్యాక్‌లాగ్స్ ఉండటం సరికాదు. అధికారులు క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా సమస్యలను గుర్తించి సరిచేయాలి. ఈ నెల 16 నాటికి అన్ని జిల్లాల్లోనూ గ్యాస్ బుక్ చేసిన 5 రోజుల్లోగా డెలివరీ అయ్యేలా చూడాలి. పెట్రోల్ బంకులపై నిత్య పర్యవేక్షణ, బల్క్ విక్రయాలపై నిఘా కొనసాగాలి. ప్రస్తుతం పరిస్థితి సాధారణ స్థితికి చేరినా, పర్యవేక్షణ పరంగా నిర్లక్ష్యం వద్దు. సామాజిక మాధ్యమాల్లో అనవసర భయాలకు తెరలేపే వారిపై పోలీసుల సాయంతో చర్యలు తీసుకోండి’ అని మంత్రి పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లాల వారీగా ప్రత్యేక టాస్క్‌ఫోర్సులు ఏర్పాటు చేసి, నిఘా ఉంచాలని సూచించారు. ‘గోదాములు, రేషన్ దుకాణాల నుంచి బియ్యం తరలిపోతోందన్న సమాచారం ఉంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోండి. 6ఏ కేసులే కాకుండా పీడీ యాక్ట్ నమోదు చేయించండి. పలు జిల్లాల్లోని కొన్ని రేషన్ దుకాణాల ద్వారా నాణ్యత లేని సరకులు పంపిణీ అవుతున్నాయన్న సమాచారం వస్తోంది. దీనిపై ఆయా జిల్లాల అధికారులు సమగ్ర నివేదికను ప్రధాన కార్యాలయానికి పంపండి’ అని మనోహర్ ఆదేశించారు.

## ఆ యూనిఫాం కనిపిస్తే ప్రజలకు ధైర్యం: ఎన్డీఆర్ఎఫ్‌పై అమిత్ షా ప్రశంసలు

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 14)**

జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (ఎన్డీఆర్ఎఫ్) తన 20 ఏళ్ల సేవలకు గానూ అత్యున్నత గౌరవాన్ని అందుకుంది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఎన్డీఆర్ఎఫ్ ప్రతిష్ఠాత్మక ‘ప్రెసిడెంట్స్ కలర్’ పురస్కారాన్ని స్వీకరించింది. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన రెండు దశాబ్దాలుగా నిస్వార్థ సేవతో ఎన్డీఆర్ఎఫ్ దేశ ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని చూరగొందని కొనియాడారు.ఈ వేడుకలో భాగంగా అమిత్ షా.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి, పరేడ్‌ను సమీక్షించారు. దేశవ్యాప్తంగా విపత్తు ప్రతిస్పందన, సహాయక చర్యలు, మానవతా సేవలో ఆ దళం అందిస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

“ప్రెసిడెంట్స్ కలర్ పురస్కారం అందుకోవడం ఏ దళానికైనా గర్వకారణం. ఎన్డీఆర్ఎఫ్ తన 20 ఏళ్ల సేవ, ధైర్యం, పరాక్రమం, అంకితభావంతో ఈ గౌరవానికి సంపూర్ణంగా అర్హత సాధించింది. ఈ 20 ఏళ్ల ప్రస్థానం కేవలం విజయాలు, గుర్తింపులకు మాత్రమే పరిమితం కాలేదు. మీ కర్తవ్య దీక్షతో ఈ పురస్కారానికి మీరు న్యాయం చేశారు” అని అమిత్ షా అన్నారు.“ఎక్కడ విపత్తు జరిగినా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తమ యూనిఫాంలో అక్కడికి చేరుకోగానే, ప్రజలు ఊపిరి పీల్చుకుంటారు. తమను రక్షిస్తారనే నమ్మకం వారిలో కలుగుతుంది. కేవలం 20 ఏళ్లలోనే ఈ దళం 140 కోట్ల మంది ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంది” అని షా ప్రశంసించారు. ఎన్డీఆర్ఎఫ్ కేవలం మనుషుల ప్రాణాలనే కాకుండా, జంతువులను కూడా రక్షిస్తోందని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని కనిష్ట స్థాయికి తగ్గించడం తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.విపత్తుల నిర్వహణపై హోం మంత్రిత్వ శాఖ విస్తృతంగా పనిచేస్తోందని, వడగాల్పులు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 2014 నుంచి విపత్తు నష్టాలను తగ్గించడమే కాకుండా సన్నద్ధత, ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపరిచేందుకు కృషి జరుగుతోందన్నారు. “విపత్తుల్లో మరణాల సంఖ్యను సున్నాకు చేర్చే లక్ష్యం దిశగా మనం ఇప్పుడు అడుగులు వేయగల స్థితిలో ఉన్నాం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఏదైనా సైనిక లేదా పారామిలటరీ దళం అందించిన అసాధారణ సేవ, అంకితభావానికి గుర్తింపుగా ‘నిషాన్’ అని పిలిచే ఈ ‘ప్రెసిడెంట్స్ కలర్’ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ చిహ్నాన్ని అధికారులు తమ యూనిఫాం ఎడమ చేతి స్లీవ్‌పై ధరిస్తారు. భవిష్యత్తులోనూ ఎన్డీఆర్ఎఫ్ మరింత శక్తితో దేశ ప్రజలను అన్ని రకాల విపత్తుల నుంచి రక్షిస్తుందన్న నమ్మకాన్ని అమిత్ షా వ్యక్తం చేశారు.





## మైనర్ బాలికల పట్ల లైంగికదాడులు చేస్తే కఠిన చర్యలు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌ఛార్జి కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)**

18 సంవత్సరాల లోపు బాల , బాలికల పట్ల లైంగికంగా దాడి చేయడం వల్ల కఠినమైన ఫోక్సో యాక్ట్ కింద శిక్షలు విధించబడతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ అన్నారు. గురువారం ఒంగోలు పట్టణంలోని స్వధార్ హోమ్ లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని బాల్య, వివాహాల నిర్మూలన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. అదేవిధంగా ఆగస్టు నెలలో గౌరవ సుప్రీంకోర్టు వారు నిర్వహించే లోక్ ఆదాలత్ నందు వ్యాజ్యాలు ఉన్నవారు తమ యొక్క న్యాయమైన సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఉచితంగా న్యాయ సహాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు అరుణ, తమ్మిశెట్టి రమాదేవి, బీరం అరుణ పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల


షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

15.05.26 శుక్రవారం


## యధేచ్ఛగా తిరముల భక్తుల దోపిడీ

**వైసిపి హయాంలో కూడా శ్రీవాణి ట్రస్ట్ పై నిందలు వేసిన టిడిపి**

**కూటమి ప్రభుత్వంలో ఏ పంటలకు గిట్టుబాటు ధరలు లేవు**

**రైతులను నిండా ముంచిన కూటమి**

**కూటమి ప్రభుత్వ తీరును వెంకన్న స్వామి, ప్రజలు గమనిస్తూనే ఉన్నారు**

**కూటమి ప్రభుత్వంపై రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి**

4



## నెలాఖరులోగా రైతులందరూ యాప్‌లో వివరాలు నమోదు చేయాలి

**జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 14)**

అగ్రికల్చర్ ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ లో రైతులందరూ తమ వివరాలను ఈ నెలాఖరులోపు నమోదు చేసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాల పై గురువారం ప్రకాశం భవనం నుంచి మండల, డివిజన్ స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాల ద్వారా ప్రయోజనం పొందేందుకు అవసరమైన విశిష్ట సంఖ్య కోసం రైతులందరూ తమ వివరాలను కచ్చితంగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. రైతులకు సంబంధించిన ‘ మీకోసం ’ అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా వినూత్నంగా చేస్తున్న సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. తక్కువ ఖర్చుతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్న

రైతుల వివరాలు, అనుసరిస్తున్న విధానాలను సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. వేసవిలో పశువులకు దాణా సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు

4



## మార్కాపురం పట్టణంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 14)**

మార్కాపురం పట్టణంలో గురువారం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 నుంచి 9 గంటల మధ్య వివిధ ప్రాంతాల్లో పర్యటన చేసి పలు విషయాలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ముందుగా పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో

4

పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రధాన కూడలి కాబట్టి అక్కడ ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అక్కడ నుంచి నాగులవరం రోడ్డులోని రాజ్యలక్ష్మి కాలనీకి వెళ్లి జనగణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీ ఇల్లు వద్దకు వచ్చే ఎమ్యూనరేటర్ల కు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం సెవెన్ హిల్స్ సెంటర్ వద్ద జంక్షన్ ను పరిశీలించి అక్కడ గుర్తుండే నిర్మాణం ఒకటి చేపట్టాలని మున్సిపల్ సిబ్బంది ఆదేశించారు. ఇక పట్టణ శివారులోని డంపింగ్ యార్డ్ కు వెళ్లి చెత్తను ప్రాసెస్ చేసే విధానాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద సృష్టించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ జంక్షన్ వద్ద జిల్లాను ప్రతిబింబించేలా చిహ్నం ఒకటి ఏర్పాటు చేయాలన్నారు. అక్కడి నుంచి మార్కెట్ యార్డ్ లోపలికి వెళ్లి రైతులతో మాట్లాడి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం టిట్కో ఇళ్లను పరిశీలించి అక్కడి మౌలిక సదుపాయాలు కల్పనపై ఆరా తీశారు. అదేవిధంగా ఆర్టీసి బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి పరిశుభ్రత, నాణ్యత వంటి అంశాలను అక్కడికి వచ్చిన వారిని అడిగి తెలుసుకొని వారికి జిల్లా కలెక్టరే స్వయంగా వడ్డించి సంతృప్తి పరిచారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం**





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 14)**

మార్కాపురం జిల్లాలో ఆగస్టు 15 నాటికి గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆ శాఖ అధికారులు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం గృహ నిర్మాణల ప్రగతి పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహ నిర్మాణ కోసం కేటాయించిన లేఔట్లలో నీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. గతంలో బేస్మెంట్ లెవెల్‌లో వదిలేసిన గృహాలను గుర్తించి వాటిని రద్దు చేస్తామన్నారు. నూతన గృహాలు నిర్మించుకునే వారికి డిఆర్‌డిఏ, మెప్మాల ద్వారా రుణాలు ఇప్పిస్తామన్నారు. జిల్లాకు కేటా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ఎంవి మోహన్‌రావు, ఈఈ పవన్ కుమార్, డీఈలు కోటిరెడ్డి, సురేష్ బాబు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.యించిన మొత్తం 3,381 ఇళ్లను ఇచ్చిన గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పీడీ ఎంవి మోహన్‌రావు, ఈఈ పవన్ కుమార్, డీఈలు కోటిరెడ్డి, సురేష్ బాబు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 14)**

వైఎస్ఆర్సిపి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రైతాంగానికి జీవ నాడిగా మారిన పొగాకు పంటకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. గురువారం ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు స్థానిక పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. వేలం సరళిని పరిశీలించారు. గిట్టుబాటు ధర విషయంలో రైతులకు న్యాయం చేయాలని వేలం నిర్వహణ అధికారి రాజగోపాల్‌రెడ్డిని కోరారు. రైతును తెచ్చిన బేళ్లను తిప్పి పంపకుండా కచ్చితంగా కొనుగోలు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందన్నారు. ఇంకా పొగాకు రైతులు ఎంతో శ్రమ వచ్చి పెట్టుబడులు పెట్టి పండించిన పొగాకు పంట వేలం కేంద్రాల్లో నోబెడ్ రూపంలో తిరస్కరించడం దారుణం అన్నారు. వ్యాపారులు లాభం కోసం వ్యాపారం చేస్తారని రాజకీయ నాయకులు మాత్రం పొగాకు రైతులు ఆదుకునేందుకు నిధులు కేటాయించి కొనుగోలు చేయాలన్నారు. రైతులు నాణ్యమైన పొగాకు తెచ్చినా, సరైన గిట్టుబాటు ధర లేక కేవలం రూ.22,000 కొనుగోలు చేస్తున్నారని గత ప్రభుత్వం హయాంలో అదే పొగాకు రూ.36,000 వరకు కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దిగజారిన ధరలతో ఒక రైతుకు సుమారు రూ.4 నుంచి రూ.5 లక్షల వరకు నష్టపోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఐదు వందల కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు చేయాలన్నారు.

4





## ఆకలితో అలమటిస్తున్న కుటుంబానికి స్నేహహస్తం అండ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 14)

కనిగిరిలో మానవత్వాన్ని చాటే హృదయాన్ని కదిలించే ఘటన చోటుచేసుకుంది. తల్లికి మతిస్థిమితం సరిగా లేక రోడ్ల వెంట భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న ఓ నిరుపేద కుటుంబం తిండికీ ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సుధీర్ బాబు వెంటనే స్పందించి ఆ కుటుంబానికి చేయూత అందించారు. గురువారం ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు బియ్యం, చీరలు, కూరగాయలు, కిషోర బాలికలకు అవసరమైన పౌష్టికాహారం తదితర నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. సహాయం అందుకున్న కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించాలని కోరారు. మన చుట్టూ ఇబ్బందుల్లో ఉన్నవారిని గుర్తించి చేతనైన సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. స్నేహహస్తం ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలపై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 14)

ప్రజలను కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామ స్థాయిలో రెవెన్యూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంమే లక్ష్యంగా వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమన్ని మండలంలోని చింతగుంపల గ్రామంలో రొండో పర్యాయం నిర్వహించినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. గురువారం మండలంలోని చింతగుంపల గ్రామంలో జరిగిన వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో 7అర్జీలు స్వీకరించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామస్థాయిలో భూ మరియు రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఒక నెల-ఒక గ్రామం -నాలుగు సందర్శనలు అనేకార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రెవెన్యూ అధికారులు ప్రతి గురువారం ఎంపిక చేసిన గ్రామాన్ని సందర్శించి, ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కారం చూపుతారని తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోని తమ సమస్యలకు పరిష్కారించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరరావు, సర్వేయర్ సజ్జ లోకేష్, విఅర్ఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో పైప్‌లైన్‌కు మరమ్మతులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 14)




మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి సహకారంతో పొదిలి పట్టణం బీసీ కాలనీలో గత 20 రోజులుగా సాగర్ పైపులు పగిలి పోవడంతో మంచి నీళ్ల కోసం స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం 10వ వార్డు కన్వీనర్ జంగం కొండయ్య దృష్టికి రావడంతో విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నగర పంచాయతీ ఏఈకి కమిషనర్‌కి చెప్పి వెంటనే సమస్య పరిష్కరించాలని తెలిపారు. వార్డు కన్వీనర్ జంగం కొండయ్య కూటమి నాయకులు దగ్గరుండి మునిసిపల్ సిబ్బందితో పనులను ప్రారంభించి పైప్ లైన్లను బాగు చేయించి సమస్యను పరిష్కరించారు. వార్డులోని ప్రజలు వార్డ్ కన్వీనర్ జంగం కొండయ్యని కూటమి నాయకులను అభినందించారు.

## మార్కాపురం పట్టణంలో కలెక్టర్ సుడిగాలి పర్యటన







## నెలాఖరులోగా రైతులందరూ యాప్‌లో వివరాలు నమోదు చేయాలి

ఉత్పత్తి చేస్తున్న సముద్రపు నాచుకు మార్కెట్ అవకాశాలను కల్పించడంపైనా దృష్టి సారించాలని ఆయన చెప్పారు. ఎల్ నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేలా రైతు సాధికార సంస్థ ప్రచురించిన ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళికను ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిని, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు వరలక్ష్మి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## యధేచ్ఛగా తిరముల భక్తుల దోపిడీ

(షణ్ముఖ వెలుగు,ఒంగోలు, మే14):

కూటమి ప్రభుత్వ హయాంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ను బ్లాక్ మార్కెట్ గా మార్చి దోచుకుంటున్నారని రాజ్యసభ సభ్యులు, వైసీపీ నాయకులు వై. వి సుబ్బారెడ్డి కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. గురువారం ఒంగోలుకు విచ్చేసిన వై వి సుబ్బారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే శ్రీవాణి ట్రస్ట్ ను ఎత్తివేస్తామని పేర్కొన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు అదే శ్రీవాణి ట్రస్ట్ ద్వారా తిరుమల దర్శనాలు చేయిస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వైసీపీని టార్గెట్ చేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టకు భంగం వాటిల్లెలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ తీరును వెంకన్న స్వామి, రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో నేడు రైతు ఆనందంగా లేరన్నారు. ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. పొగాకు రైతులు గిటుబాటు ధర లేక అల్లాడుతుంటే, మొక్కజొన్న రైతు పంటను రోడ్లపై పారపోస్తున్నారు అన్నారు. ఆక్వా ఫీడ్ ధరలు పెరిగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆక్వా రైతులు ఉన్నారన్నారు. చేపల చెరువుల రైతులు కూడా అదే పరిస్థితి అన్నారు. పంటలకు ఇన్సూరెన్స్ కట్టి, ప్రభుత్వం రైతుల పక్షాన నిలవడంలో విఫలమైందన్నారు. వైసిపి హయాంలో రైతుల పక్షాన ఇన్సూరెన్స్ ప్రభుత్వమే కట్టిందన్నారు. అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన తీరును మార్చుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## పొగాకు రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి





కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోలేని ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకపోయినా ఒకటే అన్నారు. గత ఏడాది రైతుల కోసం మత్తుగా వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యక్రమం సందర్భంగా ఈ ప్రభుత్వం రైతులపై కేసులు పెట్టడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్న రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులను తట్టుకొని రైతులు ఎంతో వయ ప్రయాసలకు ఓర్చి పొగాకు పంట పండిస్తున్నా గిట్టుబాటు ధర లేక అవస్థలు పడుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి చొరవతో పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు సిండికేట్ అయిన వ్యాపారులకు ధీటుగా రూ.100 కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి కొనుగోలు చేయించిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతు సంక్షేమం కోసం రూ.500 కోట్లు కేటాయించి పొగాకు కొనుగోలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొదిలి, కొనకనమిట్ల మండల కన్వీనర్లు గుజ్జుల సంజీవరెడ్డి, మోర శంకర్‌రెడ్డి, జడ్పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, వైఎస్ఆర్సిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాస్‌రెడ్డి, కెవి రమణారెడ్డి, కోవెలకుంట్ల నరసింహారావు, కొండ్రగుంట సుబ్బారావు, శ్రీనివాసరావు, యక్కలి శేషగిరిరావు, బీరం కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటిసి మెట్టు వెంకటరెడ్డి, శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు, రైతులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది?: జగన్

- ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై జగన్ స్పందన
- ఫీడ్ కంపెనీలతో కూటమి ప్రభుత్వం కుమ్మక్కైందంటూ తీవ్ర విమర్శలు
- ధరలు తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్
- లేకపోతే రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని హెచ్చరిక




(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 14)

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా ఫీడ్ ధరల పెంపు అంశంపై రాజకీయ దుమారం రేగుతోంది. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఫీడ్ కంపెనీలతో ప్రభుత్వం కుమ్మక్కై, కమీషన్ల కోసం ఆక్వా రైతులను దారుణంగా దోచుకుంటోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. పెంచిన ధరలను తక్షణమే పూర్తిగా ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని జగన్ హెచ్చరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు ఆక్వా రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని జగన్ విమర్శించారు. "మీ పరిపాలనలో దోపిడీకి ఏ రంగమూ మినహాయింపు కాదు. చివరకు ఆక్వా ఫీడ్ ధరల విషయంలో కంపెనీలతో కుమ్మక్కై ఆక్వా రైతులను కూడా దోచుకుంటున్నారు" అని ఆయన ధ్వజమెత్తారు. ఫీడ్ కంపెనీల యాజమాన్యాలు టీడీపీ సానుభూతిపరులని, కమీషన్ల కోసం వారితో చంద్రబాబు లాలూచీ పడ్డారని, అందుకే వారు అడ్డగోలుగా ధరలు పెంచుతున్నా ప్రభుత్వం మౌనంగా ఉందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులను సిండికేట్ల నుంచి, దళారుల బారి నుంచి కాపాడేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, ముఖ్యమంత్రి చైర్మన్‌గా 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ' (ఏపీఎస్ఏడీఏ)ని ఏర్పాటు చేశామని జగన్ గుర్తుచేశారు. ఈ సంస్థ ద్వారా సీడ్, ఫీడ్ నాణ్యత, ధరలను నియంత్రించడంతో పాటు, ఆక్వా ఉత్పత్తులకు ప్రభుత్వమే ధర నిర్ణయించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. దీనికితోడు, ఆక్వా రైతులకు యూనిట్ కరెంటును కేవలం రూ.1.50కే అందించి అండగా నిలిచామని పేర్కొన్నారు. అయితే, టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్దేశపూర్వకంగానే ఏపీఎస్ఏడీఏను నిర్వీర్యం చేసి, తమ ప్రభుత్వ చర్యలన్నింటినీ నీరుగార్చిందని విమర్శించారు. ఏపీఎస్ఏడీఏ అనుమతి లేకుండా కంపెనీలు ధరలు పెంచాయని ప్రభుత్వం ఇప్పుడు చెప్పడం ప్రజల చెవిలో పువ్వులు పెట్టడానికేనని జగన్ ఎద్దేవా చేశారు. "ఒక ప్రభుత్వాన్ని, చట్టాన్ని ధిక్కరించే ధైర్యం ఆ కంపెనీలకు ఎలా వచ్చింది? వాళ్లు మీవాళ్లు కాబట్టే కదా?" అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఫీడ్ ధరల పెంపును తాత్కాలికంగా నిలిపివేశామంటూ ప్రభుత్వం మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని హితవు పలికారు. పెంచిన ధరలను పూర్తిగా వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం ఆగదని, రైతుల పక్షాన వైసీపీ అండగా నిలుస్తుందని జగన్ స్పష్టం చేశారు.

# ఇంటూరి విజయకేతనం
## జిల్లా మాజీ సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి మర్రిబోయిన వెంకయ్య

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)**

కందుకూరి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు గడిచిన రెండు సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో రామాయపట్నం పోర్టుతో విజయం సాధించారని జిల్లా మాజీ సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి మర్రిబోయిన వెంకయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్లపాలెం భూనిర్వాసితులు 371 మందికి ఆర్ అండ్ ఆర్ కాలనీ అతి సుందరంగా తీర్చిదిద్ది, ఇచ్చిన మాట ప్రకారం 20 నెలలకే ఆ కుటుంబాలను ఎమ్మెల్యే ఇంటూరి సంతోషపెట్టారన్నారు. రావూరు, చేవూరు, కరేడు గ్రామాలకు బిపిసిఎల్, ఇండో సెల్ కంపెనీలు తెచ్చి నిరుద్యోగ సమస్య లేకుండా చూశారన్నారు. మరో ప్రక్క భూములిచ్చిన రైతులకు న్యాయం జరిగేలా ఇండస్ట్రియల్ యాజమాన్యాన్ని సమన్వయపరిచి మధ్యవర్తిగా వ్యవహరించిన తీరు "శభాష్" అనిపించుకున్నారన్నారు. కందుకూరు పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి శుభ్రతకు తోడ్పడ్డారన్నారు. పట్టణాన్ని రోడ్లు, విద్యుత్ కాంతులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుందరమైన నగరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రతి మండలంలో ఉన్న గ్రామాలు, పల్లెలు సైతం సీసీ రోడ్లు, సైడ్ కాలవలు కోట్లు రూపాయలతో నిర్మించారన్నారు. ఉలవపాడు మండలం చాగోల్లు దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఒకటవ తేదీ తనకు ఎన్ని




పనులు ఉన్నా ప్రక్కన పెట్టి పెన్షన్ ఇస్తూ వృద్ధులను పలకరించి వారి ఆనందాన్ని స్వయంగా తిలకించటం ఇంటూరి నైజమన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా సిఎంఆర్ రిలీఫ్ ఫండ్ నియోజకవర్గంలోని ప్రజలకు అనేక మందికి ప్రతి నెల రెండు పర్యాయాలు కోట్ల రూపాయలు స్వయంగా చెక్కులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కందుకూరు పట్టణంలో శ్రీ అంకమ్మ తల్లి గుడి అభివృద్ధి విషయంలో ఎంతో తోడ్పడ్డారని పేర్కొన్నారు. వలేటివారిపాలెం మండలం మాలకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అభివృద్ధితో పాటు భక్తులకు స్వామి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహణ బ్రహ్మాండం అని భక్తుల నుంచి ప్రసంశలు అందుకున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలల్లో మెరుగైన వైద్యం, విద్య కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు సహాయ, సహకారాలతో అభివృద్ధి అందించారన్నారు. గత ప్రభుత్వం రైతులను భూముల విషయంలో తప్పుదారి పట్టిస్తే వాటిని సరిచేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు స్వయంగా ప్రతి మండలంలోని గ్రామాలకు వెళ్లి అందించడం జరిగిందన్నారు. ఈ రెండు సంవత్సరాలలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో మళ్లీ మళ్లీ నాగేశ్వరావు మా ఎమ్మెల్యేగా కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కావున తమ ఎమ్మెల్యే ఆయురారోగ్యాలతో జరగబోవు మూడు సంవత్సరాలు ప్రశాంతమైన పరిపాలన చేయాలని ఆకాంక్షిస్తూ ఆయనకు ఆ లక్ష్మీనరసింహస్వామి అభయం నిండుగా ఉండాలని వేడుకుంటూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.




# ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన టి వెంకట కృష్ణయ్య

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)**

ఒంగోలు నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా టి.వెంకట కృష్ణయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పని చేసిన డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు దీర్ఘకాలిక సెలవులో వెళ్లిన నేపథ్యంలో పల్నాడు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నందు సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న వెంకట కృష్ణయ్యను రాష్ట్ర ప్రభుత్వం ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్‌గా నియమించింది. ఈ మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయనను ఒంగోలు నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఇతర పెద్దల సహకారంతో ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. నగర అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించిన ఆయన మంచినీరు పారిశుధ్యం ప్రజా సమస్యలపై దృష్టి సాధిస్తామని తెలియజేశారు. కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి సంతృప్తి చెందేలా సేవలు ఉండాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రాజాబాబును, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావును ఆయన మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ ఐసయ్య, మెడికల్ అధికారి డాక్టర్ వైష్ణవి, అధికారులు ఇబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావుని మర్యాదపూర్వకంగా కలిశారు.






# సీతానాగులవరంలో హోరాహోరీగా ఎడ్ల పందాలు



## విజేతలుగా నిలిచిన 'బిరం బుల్స్'

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 14)**

మండలంలోని సీతానాగులవరం గ్రామంలో వెలసిన శ్రీ విరాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణ చేపట్టారు. ఉత్కంఠభరితంగా 'పాల పండ్ల' ఎడ్ల పందెం వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన పాల పండ్ల విభాగం ఎడ్ల లాగుడు పోటీలు గ్రామస్తులను, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బలమైన ఎడ్ల జతలు తమ సత్తాచాటాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీల ఫలితాలు ఇలా ఉన్నాయి. ప్రథమ బహుమతి బిరంబుల్స్(సాంబవరం, నంద్యాల జిల్లా) 5265 అడుగులు, రూ. 50,000, ద్వితీయ బహుమతి బిరం బుల్స్ (సాంబవరం, నంద్యాల జిల్లా) 4852 అడుగులు రూ.30,000, తృతీయ బహుమతి లాయర్ కృష్ణ ఎడ్ల జత (దర్గా, కంభం మండలం) 4506 అడుగులు, రూ.20,000 అందుకున్నారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల యజమానులకు దాతల చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. నంద్యాల జిల్లాకు చెందిన బిరం బుల్స్ రెండు ప్రధాన బహుమతులను కైవసం చేసుకోవడం విశేషం. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, యువత, రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఎడ్ల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.



# బ్లాక్‌స్పాట్ పై జాయింట్ ఇన్‌స్పెక్షన్








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)**

ప్రకాశం జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల ఆధ్వర్యంలో గురువారం 5 బ్లాక్ స్పాట్స్ మీద సంయుక్త తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 23 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం జరిగింది. అందులో 13 బ్లాక్ స్పాట్స్ ఫిబ్రవరి నెలలో సంయుక్తంగా తనిఖీ చేశామన్నారు. మిగిలిన 10 బ్లాక్ స్పాట్స్ కి గాను ఐదు బ్లాక్ స్పాట్స్ గురువారం సంయుక్తంగా తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అలవలపాడు క్రాస్ రోడ్, వెంకటాపురం క్రాస్ రోడ్, తిమ్మన్నపాలెం విలేజ్ జంక్షన్, యాదవ హోటల్, పైలాన్ సెంటర్ దగ్గర, మెదరమెట్ల, ద్వారకా నగర్ జంక్షన్, అద్దంకి వద్ద ఈ తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీల్లో దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, సిఐ, ఎస్ఐ, అద్దంకి సిఐ, ప్రాజెక్ట్ డైరెక్టర్ నేషనల్ హైవేస్ 16 అనిల్ కుమార్, వారి టీం, స్టేట్ హైవేస్ 2 (36) (నార్కెట్పల్లి-అద్దంకి-మేదరమెట్ల) వారు పాల్గొని రహదారి ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి వాటిపై తీసుకోవలసిన చర్యలను చర్చించడం జరిగిందన్నారు.

# కంభంలో వీధి కుక్కల బీభత్సం

**స్టార్ లాడ్జ్ ఏరియాలో ముగ్గురిపై దాడిచేసిన కుక్కలు**

**గాయాలతో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలు**

**పట్టించుకోని అధికారులు**






**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 14)**

కంభం పట్టణంలోని బస్టాండ్ సమీప స్టార్ లాడ్జ్ ఏరియాలో వీధి కుక్కలు బీభత్సం సృష్టించాయి. రోడ్డుపై వెళ్తున్న ఓ వ్యక్తిపై మరోచోట ఇద్దరిపై ఒక్కసారిగా కుక్కలు దాడి చేయడంతో కాలిపై తీవ్ర గాయాలు అయ్యాయి. దాడిలో బాధితుడి కాలికి గాట్లు పడటంతో స్థానికులు వెంటనే స్పందించి అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సంఘటనతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా రాత్రి సమయంలో, బస్టాండ్ పరిసరాల్లో వీధి కుక్కల సంచారం ఎక్కువైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బస్టాండ్, లాడ్జ్ ప్రాంతాల్లో తరచూ ప్రయాణికులు రాకపోకలు సాగించే నేపథ్యంలో వెంటనే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# స్కూల్ బస్సు యాజమాన్యాలు నిబంధనలు పాటించాలి






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

జిల్లాలో 744 స్కూళ్ళు, కాలేజీల యాజమాన్యాలకు ఏఐఎస్ 63 నిబంధనల ప్రకారం ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఒంగోలు ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల తెలిపారు. అందులో భాగంగా స్కూల్ బస్సు యాజమాన్యాలు క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికేట్, ఇతర అవసరమైన పత్రాలను నవీకరించుకోవాలి. సంబంధిత రికార్డులను పూర్తి స్థాయిలో సరిచేసి నిర్వహించాలి. ఏఐఎస్ 63 నిబంధనల ప్రకారం స్కూల్ బస్సులన్నీ ఎఫ్డీసీసీ,ఎఫ్ఏసీ, ఎఫ్పీఎస్, ఎఫ్ఏబీ అత్యవసర ద్వారము, అత్యవసర కిటికీలు అన్ని కిటికీలకు హారిజంటల్ రైలింగ్స్, ఖాణ స్పీడ్ లిమిట్ జిపిఎస్ సిస్టం, ప్యానిక్ బటన్స్ తదితర భద్రత పరికరాలను అమర్చుకొనవలెను. హెవీ లైసెన్స్ కలిగి అయిదు సంవత్సరముల అనుభవములు కలిగి 60 సంవత్సరముల లోపల వున్న వ్యక్తులను డ్రైవర్లుగా నియమించాలన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ ఏటిఎస్ వద్ద నుండి పొందిన తర్వాత ప్రతి బస్సును ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయం, ఒంగోలు, దర్శి, కందుకూరు నందు వాహన తనిఖీ అధికారుల ఎదుట హాజరు పరిచి స్కూల్, కాలేజీ బస్సులు ఏఐఎస్ 63 నిబంధనలు అన్ని కూడా అమర్చి ఉన్నాయా లేదా అని పరిశీలించుట హాజరు పెట్టవలెను. ఇప్పటివరకు ఈ నెల 28.04.2026 నుండి 14.05.2026 వరకు 47 స్కూల్, కాలేజి యాజమాన్యాల 250 స్కూల్, కాలేజి బస్సులను ఏఐఎస్ 63 నార్మ్స్ ప్రకారం తనిఖీలు చేయడం జరిగింది. 250 వెహికల్స్ ఏఐఎస్ 63 నార్మ్స్, అన్ని తనిఖీ చేయగా అందులో 137 బస్సులకు ఏఐఎస్-63 నిబంధనల ప్రకారం ఉన్నాయి. 113 బస్సులను తిరిగి ఏఐఎస్ 63 నిభందనలు ప్రకారము సరి చేసుకోవలసిందిగా కోరుతూ వెనక్కి తిప్పి పంపడం జరిగినది. ప్రతి రోజు స్కూల్ ,కాలేజి బస్సుల యాజమాన్యం వారి బస్సులకు ఫిట్నెస్ కొరకు ఎ టి ఎస్ సెంటర్ నందు ఫిట్నెస్ చేయించుకొని ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయము నందు మరల ఆ కాలేజి బస్సులను వాహన తనిఖీ అధికారుల ఎదుట హాజారు పరచాల్సిందిగా కోరారు. నిబంధనలకు అనుగుణంగా లేని యెడల వాహనములు సీజ్ చేయబడును కనుక ప్రతి స్కూల్, కాలేజీ బస్సుల యాజమాన్యం తప్పనిసలుగా నిబంధనలు పాటించి స్కూల్, కాలేజీ ప్రారంభించేలోగా నవీకరణ చేసుకోవాలని కోరారు.



## పలు శుభకార్యాలకు హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 14)

వలేటివారిపాలెం మండలం కలవళ్ళ గ్రామంలో బుధవారం రాత్రి అబ్బూరి లక్ష్మీనరసింహం, శ్రీకుమారి కుమారుడు నరేష్, స్వాతి చౌదరి వివాహం జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ నాయకులు మోదేపల్లి నారాయణ, మన్నం అయ్యప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు. తూర్పుకమ్మపాలెంలో కందుకూరు పట్టణంలోని తూర్పుకమ్మపాలెంలో పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాటిబండ్ల హాజరత్తయ్య కుమారులు పంచెకట్టు కార్యక్రమం బుధవారం రాత్రి జరగగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. టీడీపీ నాయకులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోంపల్లి మనోహర్, రాజవరపు మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా గురువారం విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు మొదలగు పుస్తకాలు చదివించి అనంతరం పిల్లలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసే క్రమంలో వారికి లి కుందుడు గుమ్మ లి అనే ఆటను ఆడిపించడం జరిగినది.అనంతరం పిల్లలకు స్నాక్స్ అందించడం జరిగింది. కొంత మంది తల్లిదండ్రులు వారి పిల్లలను వెంటపెట్టుకొని గ్రంథాలయం వద్ద వదిలివెళ్లడం చాలా ఆనందంగా ఉంది. వారికి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 41 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

## మహిళా రక్షణకు ప్రభుత్వం తెచ్చిన చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి

### శక్తి టీంలకు సహకరించాలి వాటి సేవలను మహిళలు పొందాలి

### అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ హెల్ప్ లైన్ సేవలు పొందాలి

### వర్కింగ్ మహిళలకు సింగరాయకొండ సిఐ శ్రీహరి హితవు



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, మే 14)

మహిళా రక్షణకు ప్రభుత్వం తెచ్చిన చట్టాలను, వర్క్ ప్లేస్ లో మహిళల భద్రత ,మహిళల పై జరిగే దాడికి లైంగిక వేధింపుల పై మహిళలు అప్రమత్తగా ఉంటూ నూతనంగా తెచ్చిన భారతీయ న్యాయ సంహిత పై అవగాహన కలిగి ఉండాలని సింగరాయకొండ సీఐ వై శ్రీవారి మహిళా కార్మికులకు హితవు చెప్పారు. గురువారం స్థానిక దేవి సీ ఫుడ్స్ ఫాక్టరీలో ఆయన మహిళా కార్మికులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు, డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మహిళలు, మహిళా కార్మికులు, ఉద్యోగులతో పాటు విద్యార్థినులు బిఎన్ఎస్ చట్టం పై అవగాహ కలిగి ఉండాలని ఆయన కోరారు. వర్క్ ప్లేస్ లో మహిళలు అప్రమత్తంగా ఉండాలని మహిళల పై జరిగే నేరాల పై జాగ్రత్తగా ఉండాలని పోలీస్ సేవలను మహిళా కార్మికులు, ఉద్యోగులు అద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రధానంగా లైంగిక వేధింపులు, గృహ హింస మహిళలను వేధించడం, అపహరణ యాసిడ్ దాడులు, ట్రాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ హితవు చెప్పారు. మహిళా రక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన షి టీమ్స్ బహిరంగ ప్రదేశాలలో మహిళా వేధింపులను అరికట్టేందుకు సేవలు అందిస్తాయని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆపదలో ఉన్న వారికి రక్షణ కల్పించేందుకుప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లు 112, 100కు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు.ఈ సందర్భంగా దేవి సీ ఫుడ్స్ మహిళా కార్మికులు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సిఈఓ, డీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

న్యూఢిల్లీ నుంచి గురువారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్, ఈసీఐ నెట్ పై సిఈఓలు, డీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, డిఆర్ఓ శ్రీధర్‌రెడ్డి, ఎలెక్షన్ సెల్ తహసీల్దార్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.






## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి

### బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధి పై వినతిపత్రం అందజేత నిధుల మంజూరుకు సీఎం సానుకూల స్పందన





(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 14)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఉమ్మడి కడప జిల్లా డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం సచివాలయంలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గంలోని పలు ప్రజా సమస్యలు,పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి ముఖ్యమంత్రికి ఆయన వివరించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. బద్వేలు ప్రాంత ప్రయోజనాల దృష్ట్యా కీలకమైన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించాలని సీఎంను కోరారు.ఎమంచూరి సూర్యనారాయణ రెడ్డి విన్నపంపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. బద్వేలు నియోజకవర్గ అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన నిధులను త్వరితగతిన మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రగతిలో కడప జిల్లాకు సముచిత ప్రాధాన్యత ఉంటుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నట్లు వారు తెలిపారు.

# టూ వీలర్స్, మెకానిక్‌ల సమస్యలు పరిష్కారం చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా ఎనిమిది లక్షల మంది కార్మికులు కులమతాలకు అతీతంగా ఉపాధి పొందుతూ సమాజ అవసరాలను తీర్చేందుకు అగ్రభాగాన నిలిచిన టూ వీలర్స్ ఉ మెకానిక్ లు సమస్యలు పరిష్కారం చేసి సహాయం అందించాలనీ వాటి పరిష్కారం దిశగా పనిచేయదలచిన కార్మికుల తరపున ఆంధ్రప్రదేశ్ టూవీలర్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి రాష్ట్ర అధ్యక్షులు దాయినేని ధర్మ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన కార్మిక సంఘాలలో ఒకటైన ఈ టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్లో ఒక సభ్యునిగా ఉన్నందుకు గర్విస్తూ మా సమస్యలు ఈ క్రింద ఉదహరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి టూ వీలర్ మెకానిక్కు కార్మికశాఖ ద్వారా ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం మన టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలి. టూ వీలర్ వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్న ప్రతి కార్మికునికి ప్రమాదబీమా వైద్య సాయంకు, సాధారణ, ప్రమాదవశాత్తు జరిగే మరణాలకు ఆయా కుటుంబాలకు ఆర్థికంగా నిలదొక్కు కొనేందుకు సహాయం చేయాలి. ప్రస్తుతం టూ వీలర్స్ మెకానిక్ వృత్తిలో వచ్చిన విప్లవాత్మక నూతన బియస్ 5, బియస్ 6 టెక్నాలజీని ప్రభుత్వ ఈ వెల్ఫేర్ బోర్డ్ ద్వారా కార్మికులకు నేర్పించాలని, ఎలక్ట్రికల్ బైకులు, స్కూటర్ల మరమత్తులు చేయడం వంటివి నేర్పించడం తద్వారా నూతన తరానికి కూడా ఈ రంగంలో ఉపాది అవకాశాలు మెరుగు పరచేందుకు, స్వతంత్రంగా ఆత్మగౌరవంతో జీవించేందుకు అవకాశం కల్పించాలని కోరారు. కార్మిక శాఖ ద్వారా గుర్తింపు పొందిన, లైసెన్స్ కలిగిన ప్రతి టూ వీలర్ మెకానిక్ వృత్తి షాపు వారికి ప్రస్తుతం ఈ వృత్తిలో వచ్చిన ఆధునిక పనిముట్లు కొనుగోలు చేసుకొని మరింత మంది ఉపాది కల్పించేందుకు గాను ఏ విధమైన ష్యూరిటీ లేకుండా వడ్డీలేని కనీసం రూ.3,00,000 ముద్రా రుణాలు మంజూరు చేయాలని, తద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని విన్నవించారు. 55 సంవత్సరాలు దాటిన అర్హులైన పేదవారైన ప్రతి మెకానిక్కు మా వెల్ఫేర్ బోర్డు ద్వారా ప్రతినెల కనీసం రూ. 5,000లు ఫెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రతి జిల్లా హెడ్ క్వాటర్లో టూ వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కోరారు. పార్టీకి అండగా ఉంటున్న టూ వీలర్, 3వీలర్, 4వీలర్, 6వీలర్ మెకానిక్స్ సోదరులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని 26 జిల్లాలో ఉన్న సుమారు 30లక్షలు పైచిలుకు ఉన్న మెకానిక్ కార్మికులకు, వారిపై ఆధారపడిన వారి కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకొని, మెకానిక్‌లు అందరికి కలిపి వారికోసం ఒక కార్పోరేషన్ ను ఏర్పాటు చేసి వారికి ప్రభుత్వ గుర్తింపుకార్డుతోపాటు ప్రమాధభీమా, ప్రస్తుతం అడ్వాన్స్ టెక్నాలజీని దృష్టిలో ఉంచుకొని స్కిల్ డెవలప్మెంట్స్ ప్రోగ్రాములు ఏర్పాటుచేసి వారికి శిక్షణ ఇప్పించి, అవసరమయ్యే పరికరాలను సబ్సిడీ ద్వారా అందజేయవలసినదిగా కోరారు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వము మెకానిక్స్ సోదరులను గుర్తించి ఏ విధమైన సహాయ సహకారములు అందజేయలేదన్నారు. కావున తమరు మా యందు దయ ఉంచి తాము విన్నవించిన వాటిని పరిశీలించి కార్యరూపం దాల్చి తమకు తగిన గుర్తింపును ఇచ్చి, తగిన తోడ్పాటును ఇవ్వాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మంగళగిరి గౌరవాధ్యక్షులు వాసు, గుంటూరు జిల్లా జాయింట్ సెక్రెటరీ నల్లుమల్లు నాగరాజు, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ మంత్రి కి వినతి పత్రం అందజేసిన అసోసియేషన్ నాయకులు



## అక్రమ విద్యుత్ పై విజిలెన్స్ తనిఖీ మండల పరిధిలో 39 బృందాలుగా విస్తృత తనిఖీలు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 14)

మండల పరిధిలో 39 బృందాలుగా విస్తృత తనిఖీలు చేపట్టి వినియోగదారులకు నోటీసులు జారీచేయడమే కాకుండా రూ.4,03,000 అపరాధ రుసుము వేసినట్లు ఒంగోలు పర్యవేక్షక ఇంజనీర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. 14 మంది అధికారులూ, 82 మంది సిబ్బంది, 39 బృందాలుగా ఏర్పడి మండలంలో విద్యుత్ సర్వీసులను తనిఖీ చేశారు. మీటరు ఉండి విద్యుత్ చార్జీలు చెల్లిస్తున్న 8గృహాలకు రూ.1,41,000, అనుమతి కన్నా అధిక లోడుతో విద్యుత్ వాడుకుంటున్న 61 గృహాలకు రూ.2,30,000, మీటరు లేకుండా వాడుతున్న 20 మందికి రూ.38,000 వెరసి రూ.4,03,000 అపరాధ రుసుము విధించినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు విద్యుత్ చట్టం లోపడి ఉంటాయన్నారు. విద్యుత్ చౌర్యంపై ఫిర్యాదులను 9440812358, 9440812359, నెంబర్ల ద్వారా పూర్తి సమాచారాన్ని నేరుగా గాని వాట్సాప్ ద్వారా గాని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్‌ఇంజనీర్ టీ హైమావతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, మార్కాపురం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సియా నాయక్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఘన నారాయణ, వి వెంకటేశ్వర్లు, ఎఈ కోటయ్య, ఎఈలు, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాగును పోగొట్టుకున్న బాధితునికి బ్యాగ్ అందజేత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 14)

పొదిలి పట్టణంలో ఆటోలో కొనకనమిట్ల మంధలం సిద్ధవరం గ్రామానికి చెందిన రమణయ్య ప్రయాణించాడు. ఈ క్రమంలో తన ల్యాప్‌ట్యాప్‌తో ఉన్న బ్యాగును ఆటోలో మర్చిపోయాడు. వెంటనే తాను బ్యాగును పోగొట్టుకున్న విషయాన్ని పొదిలి ఎసఐ ఎస్ రాజేష్‌కు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎసఐ రాజేష్ వెంటనే పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించి ఆటోను గుర్తించారు. పోలీసులు ఆటోను గుర్తించి గంట వ్యవధిలో ఆ బ్యాగును బాధితుడు రమణయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ తాను పోగొట్టుకున్న బ్యాగును గంట వ్యవధిలో గుర్తించి తనకు అందజేసిన పొదిలి ఎసఐ ఎస్ రాజేష్, పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

జిల్లాలో వస్తున్న పరిశ్రమలను, గృహ నిర్మాణాలను దృష్టిలో పెట్టుకుని వాటికి తగినట్లుగా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై గురువారం ప్రకాశం భవనంలో సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్కిల్ సెన్సస్ పురోగతిపై ఈ సందర్భంగా ఆరా తీశారు. డొమెస్టిక్, ఇండస్ట్రియల్, సర్వీస్ సెక్టార్లలో డిమాండుకు తగినట్లుగా యువతకు నైపుణ్య అభివృద్ధి కల్పించాలని చెప్పారు. ఈ శిక్షణ ఇచ్చేందుకు ప్రముఖ కంపెనీల నుంచి నిపుణులను రప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత వివరాలను వారం రోజుల్లోగా సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటుగా జిల్లాలోని ప్రతి ఐటిఐ కాలేజీని కొన్ని కంపెనీలకు అనుసంధానం చేయాలని ఆయన చెప్పారు. తద్వారా రెగ్యులర్ శిక్షణా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు ఆయా కంపెనీలకు అవసరమైన సేవలపైనా అవగాహన వస్తుందన్నారు. జిల్లాలో వచ్చే ఐదేళ్లలో కొన్ని లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయని, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని జిల్లాలోని యువతకు నైపుణ్యం పెంచేలా శిక్షణ కార్యక్రమాలు ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఉపాధి కల్పన అధికారి రాజ్యలక్ష్మి, నైపుణ్య అభివృద్ధి అధికారి రవితేజ, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, ఎల్.డి.ఎం. రమేష్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మదన్, స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, రూడ్ సెట్, నెడ్క్యాప్ అధికారులు, ఐటిఐ కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## క్షణికా ఆవేశాలలో తప్పులు చేసి జైలు పాలు కావద్దు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

క్షణికా ఆవేశాలలో తప్పులు చేసి తమ యొక్క జీవితాన్ని వ్యర్థం చేసుకొని జైలు పాలు కావద్దని ఇంచార్జ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు అదనపు సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ అన్నారు. గురువారం న్యాయమూర్తి జిల్లా జైలును సందర్శించి అక్కడ ఖైదీలకు అందుతున్న ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంటశాలను తనిఖీ చేసి అక్కడ పదార్థాల యొక్క వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడుతూ న్యాయ సహాయం అవసరమైన ప్రతి ఖైదీకి ఉచితంగా న్యాయ సహాయం చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా చేస్తున్నామని ఈ అవకాశాన్ని అవసరమున్న ఖైదీలు వినియోగించుకొని ఉచితంగా న్యాయవాదిని నియమించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు లేని ఖైదీలను గుర్తించి ఉచిత న్యాయవాది నియామకం కోసం తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు ఇంచార్జ్ పర్యవేక్షణ అధికారి ఎంవి నాయుడు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి వీరరాఘవులు, జైల్ విసిటింగ్ న్యాయవాదులు శైలజ, ధనలక్ష్మి, మోబినాబి, న్యాయసేవ సహాయకులు పి శ్రీనివాసరావు, జిల్లా జైలు వైద్యులు బ్రహ్మ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల పునరుద్ధరణకు నిధుల కేటాయింపు పై అర్చక సంఘాలు హర్షం



### ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు

(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మే 14)

కామన్ గుడ్ ఫండ్ ద్వారా దేవాలయాల పునరుద్ధరణకు, టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నూతన ఆలయముల నిర్మాణంకు, పేద అర్చకుల జీవన భృతికి గాను ధూప దీప నైవేద్యం పథకం కు భారీ నిధులు మంజూరు చేయించిన సందర్భంగా అర్చక సంఘాలు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలోని పలు పురాతన దేవాలయాల పున: నిర్మాణం కు మీరు చేసినటువంటి ప్రత్యేక కృషి వలన రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 10 దేవాలయాల పునరుద్ధరణకు ఏలూరి కృషి తోమొత్తం రూ.8.40 కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారాగ్రామ దేవాలయాల అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సంస్కృతి పరిరక్షణకు ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందిస్తూ పునాది" వేసే క్రమంలో పర్చూరులో భక్తి విప్లవానికి శ్రీకారం చుట్టి మీ ప్రత్యేక చొరవతో బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీలకు నూతన దేవాలయాల నిర్మాణ రూపంలో అభివృద్ధి అందిస్తూ పర్చూరును భక్తి కేంద్రంగా రూపొందిస్తూ టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా 24 దేవాలయాల నిర్మాణానికి రూ.4.30 కోట్ల నిధులను ఎమ్మెల్యే ఏలూరి మంజూరు చేయించారన్నారు.ఎమ్మెల్యే కృషితో పేద అర్చకులకు ప్రభుత్వ భృతి కింద 10 ఆలయాలకు నెలకు రూ.10వేల చొప్పున ధూప, దీప, నైవేద్య పథకము జాబితాలో చేర్చుతూ ప్రతి ఆలయానికి నెలకు రూ.10 వేల చొప్పున జీవన భృతి అందేలా చేసిన ఎమ్మెల్యే కృషి, మానవత్వానికి ఒక నిదర్శనం అన్నారు. అర్చకుల పట్ల మీకు ఉన్నటువంటి విధేయతకు అర్చక లోకం హర్షిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణం వరద చార్యులు, దిట్టకవి నరసింహమూర్తి, బృందావనం రాఘవ కృష్ణమాచార్యులు, పరుచూరి శ్రీనివాసచార్యులు, వేదాంతం శ్రీనివాసాచార్యులు, పరుచూరి కేశవాచార్యులు, శ్రీనివాసుల హనుమాచార్యులు, రావులకొల్లు చెన్న కృష్ణమాచార్యులు, అళహరి జనార్ధనాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ ఏజెన్సీ ఆకస్మిక తనిఖీ







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)

మండలంలోని శ్రీ సాయి రామ్ భారత్ గ్యాస్ ఏజెన్సీ గోడౌన్, ఆఫీసును జిల్లా పౌరసరఫరా అధికారి ఎస్ పద్మశ్రీ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గోడౌన్‌లో ఖాళీ సిలిండర్లు, ఫుల్ సిలిండర్లు ఎన్ని ఉన్నాయో చూసి ఆన్లైన్ రిపోర్ట్ ప్రకారం సరిపోయ్యాయ లేదా చెక్ చేశారు. ధరల పట్టికల బోర్డులు వినియోగదారులకు అందుబాటులో ఉండేలాగా చూడాలని ఆదేశించారు. ఫుల్ సిలిండర్‌లు ఇచ్చేటప్పుడు తప్పకుండా ఖాళీ సిలిండర్ ఉండాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి విజయ్ భాస్కర్, విఆర్ఓ పవన్ కుమార్, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు కల్లూరి వెంకటేశ్వర్లు, మాధవి పాల్గొన్నారు.

## అంధురాలు హత్యకు కారకులైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

ఒంగోలులో అంధురాలు హత్యకు కారకులైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఒంగోలు నగరంలో దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న మురేపల్లి ఆదిలక్ష్మి ఒంగోలు నగరంలోని ఓ లాడ్జిలో హత్యకు గురికాగా హత్యను నిరసిస్తూ చేపట్టిన నిరసన కార్యక్రమంలో దివ్యాంగ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. హత్యకు కారకుడైన నిందితులను ఉరితీయాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుడైన బాధితురాలి భర్తకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతోపాటు ఆ కుటుంబాన్ని అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సామాజిక బాధ్యత కలిగి ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దివ్యంగా సంఘాల నాయకులు కోరారు. నిరసన కార్యక్రమంలో బాధితురాలి భర్త మల్లికార్జున్, సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్లో అయోధ్య శ్రీ బాల రాముని శోభాయాత్ర

## అడుగడుగునా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు









(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మే 14)

మున్సిపాలిటీ పరిధిలో గురువారం సాయంకాలం శ్రీ అయోధ్య బాల రాముని నూతన విగ్రహం శోభాయాత్ర కార్యక్రమం నాలుగు గంటల నుండి కోటవీధి రామాలయం నుండి ప్రారంభమై బద్వేల్ నాలుగు రోడ్ల కూడలి మీదుగా సిద్దవటం రోడ్డు నుండి తెలుగు గంగ కాలనీలో నూతనంగా వెలిసిన కోదండ రామస్వామి దేవాలయమునకు శోభాయాత్ర కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు. బాల రామునికి బద్వేల్ పట్టణంలో అడుగడుగున భక్తాదులందరూ మంచినీరు వారు పోసి కాయ కర్పూరం సమర్పించుకొని భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి వెంబటి జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ స్వామివారి నామస్మరణతో మారుమోగింది. పలువురు మహిళలు స్వామివారి కలశములతో జైశ్రీరామ్ అంటూ భారీ స్థాయిలో పాల్గొని స్వామివారి శోభాయాత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. మార్చి 28, తారీఖున బాలరామని శోభాయాత్ర కార్యక్రమాన్ని బద్వేల్ నియోజకవర్గస్థాయిలో ప్రారంభించారు. మొదటగా చల్లగిరి కోదండరామస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రారంభించిన శోభాయాత్ర దాదాపు రెండు నెలల పాటు గ్రామీణ ప్రాంతాలలో స్వామివారి శోభాయాత్ర కనుల పండగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నరసింహ ఆధ్వర్యంలో కనుల పండగగా నిర్వహించడం పట్ల పలువురు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ స్టేట్ డైరెక్టర్ కె,వి సుబ్బారావు. ప్రముఖ వ్యాపారవేత తులసి వెంకట శివ నారాయణ, తుమ్మలపెంట సురేష్ బాబు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, రామకోటి రాజు, కొండపల్లి వెంకట సుభాస్, వల్లశీ కొండు రమణా, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ పబ్బతి సత్యనారాయణ, సి,వి నాగేశ్వరరావు, మల్లెంకొండారెడ్డి, జొన్నలగడ్డ సుధాకర్,కొలిశెట్టి సుబ్బారావు, చుండూరు వెంకటరమణ, శివరామిరెడ్డి, పిట్టా వేణు యాదవ్, శంభు ప్రసాద్ శర్మ బోవిళ్ళ సుబ్బారెడ్డి, అక్కి సంజీవరెడ్డి, మురళి సాయి, కోటవీధి రామాలయం కమిటీ సభ్యులు, ప్రజలు తెలుగు గంగ కాలనీ కోదండరామస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే మోదీ ప్రభుత్వ లక్ష్యం

## బద్వేల్ ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ




(షణ్ముఖ వెలుగు, బద్వేలు, మే 14)

దేశంలోని అన్నదాతల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2026-27 సంవత్సరానికి సంబంధించి 14 ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలను పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు.

**ఆత్మనిర్భర్ కృషి దిశగా అడుగులు...**

రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడమే కాకుండా, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. "ఆత్మనిర్భర్ కృషి" (స్వయం సమృద్ధ వ్యవసాయం) దిశగా భారత్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పెంపు ఎంతో దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వ సహకారం...**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రంలోని రైతులకు ప్రతి దశలోనూ మేలు జరిగేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంచడం ద్వారా రైతులకు గొప్ప ఊరటనిచ్చిందని, ఇది కూటమి ప్రభుత్వాల రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని చెప్పారు. పెరిగిన మద్దతు ధరల వివరాలు (క్వింటాకు) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన ధరల ప్రకారం ప్రధాన పంటల పెంపుదల ఈ విధంగా ఉంది. సాధారణ వరి రూ.72 పెంపుతో రూ.2,441 కి చేరింది. గ్రేడ్ ఏ వరి రూ.2,461, సన్ ఫ్లవర్ (పొద్దుతిరుగుడు) గరిష్ఠంగా రూ.622 పెరిగింది. పత్తి రూ.557 పెరిగింది. నువ్వులు రూ.500 మేర పెరిగింది. ఈ నిర్ణయం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# క్విస్ కళాశాల ఉపాధ్యాయుడు పసుపుల ఠాగూర్ కుమార్‌కి డాక్టరేట్

## జేఎన్ టీయూ కాకినాడలో పీహెచ్‌డీ అభినందించిన యాజమాన్యం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తున్న పసుపుల ఠాగూర్ కుమార్ డాక్టరేట్ అందుకున్నారు. జేఎన్ టీయూ కాకినాడ యూనివర్సిటీలో ఆయన పీహెచ్ డీ పూర్తి చేశారు. " వైర్ ఆర్క్ ఎడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ ఆఫ్ ఏఏ5356 ఆఫ్ ఫంక్షనల్ ప్రాపర్టీస్ విత్ ఆర్క్ కరక్షన్ లెంత్ అండ్ అప్లికేషన్" అనే అంశంలో ఆయన రిసెర్చ్ చేశారు. టర్బైన్ బ్లేడ్ ని కన్వర్షన్ పద్ధతిలో కాకుండా ఎడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ పద్ధతిలో సులువగా ఎలా తయారు చేయాలో ఈ రిసెర్చ్ ఉపయోగపడుతుంది. జేఎన్ టీయూ కాకినాడలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి జయప్రసాద్ గైడెన్స్ లో ఠాగూర్ రిసెర్చ్ చేసి, డాక్టరేట్ అందుకున్నారు. డాక్టరేట్ అందుకున్న ఠాగూర్ కుమార్ ని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి దేవి అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి హనుమంతరావు, మెకానికల్ విభాగం హెచ్ వోడీ డాక్టర్ సమీర్ కుమార్ దేవరకొండ ఠాగూర్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com